# బలగం TV
BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ సోమవారం, 06 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


### మహనీయుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం



### తెలంగాణ అభివృద్ధి గాథను గ్లోబల్ వేదికపై పంచుకున్న కేటీఆర్



హైదరాబాద్-ఏప్రిల్ 05 : తెలంగాణ అభివృద్ధి గాథను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్జాతీయ వేదికపై పంచుకున్నారు. అమెరికా న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొన్న కేటీఆర్.. తెలంగాణ రాష్ట్ర పురోగతిపై తన అనుభవాలను పంచుకున్నారు. పోరాటాలు, త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా కేటీఆర్ తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో కేవలం పదేళ్లలోనే దేశానికి మార్గదర్శకంగా నిలచే స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, సంక్షేమ రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఆయన వివరించారు. ఈ కాన్ఫరెన్స్‌లో వ్యాపారం, ఆవిష్కరణలు, భవిష్యత్ విధానాలపై లోతైన చర్చ జరిగిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలు, నిపుణులతో జరిగిన సంభాషణలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి నమూనా అంతర్జాతీయ వేదికలపై గుర్తింపు పొందడం గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు.

# అమెరికాకు మళ్లీ షాకిచ్చిన ఇరాన్..

- **రెస్క్యూ విమానం కూల్చివేత**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 05: అగ్రరాజ్యం అమెరికాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశానికి చెందిన రెస్క్యూ విమానం జ-130ని ఇరాన్ బలగాలు కూల్చివేశాయి. ఈ విషయాన్ని ఆదివారం ఇరాన్ ప్రకటించింది. ఇటీవల ఖీ-15జు ఫైటర్ జెట్ ఇరాన్‌ను కూల్చింది. ఈ ఘటన జెట్‌లోని ఒక పైలట్ సురక్షితంగా బయటపడగా, మరో పైలట్ గల్లంతయ్యాడు. ఈ క్రమంలో తాము రెండో పైలట్‌ను కూడా రక్షించామని అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే రెండో పైలట్ కోసం చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న అమెరికా విమానాన్ని తాము కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. తాము కూల్చిన యుద్ధ విమానం నుంచి గల్లంతైన పైలట్ కోసం గాలిస్తున్న అమెరికా రెస్క్యూ విమానాన్ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ దళాలు ధ్వంసం చేశాయని ఇరాన్ మీడియా పేర్కొన్నది. ఆ ఎయిర్‌క్రాఫ్ట్ అమెరికా వైమానిక దళానికి చెందిన జ-130గా చెబుతోంది. ఫరాజ్ రేంజర్స్ అనే పోలీసు కమాండో యూనిట్ ఈ విమానాన్ని కూల్చివేసినట్లు ఖతార్ మీడియా తెలిపింది. ఇతర యూఎస్ ఫైటర్‌జెట్లకు రీఫ్యూయలింగ్ చేసేందుకు జ-130 వచ్చినట్లు పేర్కొన్నది. అందులోని సిబ్బందికి సంబంధించి ఎలాంటి సమాచారాన్ని ఖతార్ మీడియా వెల్లడించలేదు. దీనిపై అమెరికా ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదిలావుండగా.. అమెరికాకు చెందిన యుద్ధ విమానం ఖీ-15జు స్ట్రైక్ ఈగల్‌ను కూల్చివేసిన ఘటనలో ఒక పైలట్ గల్లంతయ్యారు. ఈ క్రమంలో అమెరికా సైన్యం రెస్క్యూ నిర్వహించి అతడిని రక్షించింది. పైలట్ కోసం తమ సైన్యం సాహసోపేతమైన



ఆపరేషన్ చేసి విజయం సాధించిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ కోసం తాము డజన్ల కొద్దీ విమానాలను పంపామని చెప్పారు.

## పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? :



- **ఎమ్మెల్యే హరీశ్‌రావు**

హైదరాబాద్-ఏప్రిల్ 05 : హైదరాబాద్ నడిబొడ్డున ఇంత మైనింగ్ జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రతిపక్షాల మీద సిట్ లు వేసే రేవంత్ రెడ్డి దీనిపై ఎందుకు మాట్లాడరు..? ఈ కంపెనీల కబ్జాల వెనుక సాక్షాత్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. వాళ్లు చుట్టూ ఫెన్సింగ్ వేసి బోర్డులు పెడుతున్నారు. ముందు కోహినూర్ గ్రూప్ అని, తర్వాత శిల్పా ఇన్ఫ్రా, మెగా కంపెనీ అని మార్చి మార్చి బోర్డులు పెడుతున్నారు. కంపెనీస్ యాక్ట్ వెబ్ సైట్ ప్రకారం.. శిల్పా ఇన్ఫ్రా, శిల్పా రాఘవ ఇన్ఫ్రా లలో మంత్రి పొంగులేటి కొడుకు హర్షారెడ్డి, లోహిత్ రెడ్డి, స్వప్న రెడ్డి డైరెక్టర్లుగా ఉన్నారు.

వివరాలు 4లో..

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా బీజేపీ కౌన్సిలర్ అంకం మౌనిక ఎన్నిక



ఖానాపూర్-ఏప్రిల్ 05 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌గా బీజేపీ కౌన్సి లర్ అంకం మౌనిక ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఏడుగురు కౌన్సిలర్లు ఆమెకు మద్దతుగా చేతులు ఎత్తడంతో చైర్మన్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జీవరత్నం ప్రకటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ షోయబ్ ఎన్నిక అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే బొజ్జు వ్యూహం కౌన్సిలర్లను కొనేందుకు యత్నించడానికి నానా యత్నాలు విఫలమయ్యాయి, శనివారం జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హంగామా సృష్టించడంతో అధికారులు ఎన్నికను ఆదివారం నాటికి వాయిదా వేశారు.

## గల్లంతైన పైలట్‌ను రక్షించాం..

- **అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన**



ఇరాన్-ఏప్రిల్ 05 : ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఇటీవల అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమానం 'ఖీ-15జు స్ట్రైక్ ఈగల్' కూలిపోయింది. ఈ ఘటనలో గల్లంతైన రెండో పైలట్‌ను తాజాగా అమెరికా దళాలు గుర్తించి రక్షించాయి. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దేశ చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్‌ను తమ సైన్యం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆ పైలట్ అమెరికా బలగాల ఆధీనంలోనే సురక్షితంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతడిని గుర్తించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఓ వైపు శత్రువులు అతడి కోసం వేట సాగిస్తుంటే మరోవైపు అతడి కమాండర్ ఇన్ చీఫ్, యుద్ధ కార్యదర్శి, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్, ఇతర అమెరికా యోధులు అతడి లొకేషన్‌ను 24 గంటలూ గమనిస్తూనే ఉన్నారని వెల్లడించారు. పైలట్‌ను తీసుకురావడానికి తాను డజన్ల కొద్దీ విమానాలను పంపానని, తమ రక్షణ చర్యలకు ఆటంకం కలగకూడదనే ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదని పేర్కొన్నారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఎయిర్‌మెన్ రక్షించడం అమెరికా చరిత్రలో ఇదే మొదటిసారని ట్రంప్ పేర్కొన్నారు. ఏ అమెరికన్ యోధుడిని ఎప్పటికీ ఒంటరిగా వదిలిపెట్టమని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇరాన్ గగనతలంపై తాము తిరుగులేని ఆధిపత్యాన్ని సాధించామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు.

## 2027 నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయ నిర్మాణం



హైదరాబాద్, ఏప్రిల్ 05: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. డిసెంబర్ 2027 నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయ నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. హైకోర్టు కాంప్లెక్స్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ నగరాలు, పట్టణాల్లో మొత్తం 49 కోర్టులు, నివాస భవనాల నిర్మాణ పనులను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న తొలి నిర్ణయాల్లో కొత్త హైకోర్టు సముదాయ నిర్మాణం ఒకటని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని తెలంగాణ హైకోర్టు జోన్-2 కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రేవంత్ రెడ్డితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్ వీ భట్టి, జస్టిస్ అలోక్ ఆరాధే హాజరయ్యారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ పీ శామ్ కోషి, ఇతర హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్ వీ రమణ, జస్టిస్ సుభాష్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ బీ శివధర్ రెడ్డి సహా పలువురు మాజీ న్యాయ మూర్తులు, న్యాయ నిపుణులు, ఉన్నతాధికారులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రతిపాదిత 100 ఎకరాల జ్యుడీషియల్ సిటీలో భాగమైన జోన్-2 కాంప్లెక్స్‌కు భూమిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మించబోయే భవనాల నమూనా ప్రదర్శనను కూడా అతిథులు పరిశీలించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ భవన సముదాయం కోసం రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించినట్లు వివరించారు. జోన్- 1లో పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జోన్-2 కింద నివాస

వివరాలు 4లో..

## క్యాతనపల్లిలో బాల్క సుమన్ హౌస్ అరెస్ట్

హైదరాబాద్, ఏప్రిల్ 05: పోలీసులను అడ్డు పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందస్తు అక్రమ అరెస్టులపై మండిపడ్డారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఆదివారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి నివాసంలో పోలీసులు బాల్క సుమన్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తుందని, పోలీసులతో నిర్బంధ రాజ్యం నడుపుతుందని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మరోవైపు ఆదిలాబాద్‌లో జోగు రామన్న, ఖానపూర్‌లో కోవలక్ష్మిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.



## బాసర ఆలయానికి మహార్దశ..



### రూ.225 కోట్లతో కనివినీ ఎరుగని రీతిలో..

హైదరాబాద్, ఏప్రిల్ 05: దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేయనున్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట.. ఆ సమయంలో స్వయంగా

వివరాలు 4లో..

## ఫ్రస్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడుతున్నారు

- **దాస్యం వినయ్ భాస్కర్**



హైదరాబాద్-ఏప్రిల్ 05 : కేసీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడిని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక సభలో కాంగ్రెస్ హామీలపై నిలదీస్తున్నారని వినయ్ భాస్కర్ తెలిపారు. ఫ్రస్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కాగా, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ అధికారిక క్యాంప్ కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అంతటితో ఆగకుండా కార్యాలయ సిబ్బందిపైనా దాడికి ప్రయత్నించారు. క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టడంతో పాటు అక్కడ ఉన్న ఫర్నిచర్, కిటికీల అద్దాలను పగలగొట్టి నానా హంగామా సృష్టించారు. దాడికి నిరసనగా సోమవారం గజ్వేల్ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది.

## ప్రభుత్వానికి కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి..

- **హుజూరాబాద్ ప్రజలను శిక్షించకండి: పాడి కౌశిక్ రెడ్డి**



హుజూరాబాద్-ఏప్రిల్ 05 : హుజురాబాద్‌లో డంపింగ్ యార్డును రద్దు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. అయినా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుంచి వచ్చే చెత్త మొత్తం మా హుజురాబాద్ కు తీసుకురావడం ఎందుకు? మా ప్రజలు ఏం తప్పు చేశారు? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. నిన్న నేను హుజురాబాద్ బంద్‌కు పిలుపునిస్తే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించి అద్భుతంగా విజయవంతం చేశారని తెలిపారు. ఒక్క దుకాణం కూడా తెరవకుండా ప్రజలు ఐక్యంగా నిలబడి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఇది హుజురాబాద్ ప్రజల ఆవేదనకు నిదర్శనమని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి నా మీద కోపం ఉంటే నాపై చర్యలు తీసుకోండి. కానీ హుజురాబాద్ ప్రజలను శిక్షించకండి అని కోరారు. ఇతర ప్రాంతాల చెత్తను మా హుజురాబాద్ పై మోపాలని ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. నిన్నటి బంద్‌తో ప్రభుత్వం మేల్కొని వెంటనే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏప్రిల్ 7 ఉదయం 10 గంటల నుంచి 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేపడతానని ప్రకటించారు. ప్రజల కోసం పోరాటం ఆగదని, అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు

balagamtv100@gmail.com

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రకృతి బీభత్సం..

### భారీగా పంట నష్టం, కూలిన చెట్లు.





**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం రాత్రి ప్రకృతి కన్నెర్ర చేసింది. జిల్లావ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఈ అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలు నీటిపాలు కావడంతో రైతన్నలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇల్లంతకుంట, గంభీరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి మండలాల్లో వర్షం తీవ్రత అధికంగా ఉంది. ఇల్లంతకుంట మండలంలో ఈదురుగాలుల ధాటికి మామిడి కాయలు భారీగా నేలరాలాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట కూడా పలుచోట్ల నేలవాలడంతో రైతులు తీవ్ర నష్టపోయారు.తంగళ్ళపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని ప్రధాన రహదారులపై చెట్లు కూలడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడ్డది . వీర్నపల్లి మండల కేంద్రంలో పెనుగాలుల ధాటికి ఒక ఇంటి గోడ కూలి, అక్కడ నిలిపి ఉంచిన ఆటో, కారుపై పడింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తు ఎవరికీ ప్రాణాపాయం కలగలేదు.?అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త అయిన జగ్జీవన్ రామ్ గారు వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి భారత పార్లమెంటులో సుమారు 40 సంవత్సరాల పాటు సేవలందించారని తెలిపారు. వివిధ కీలక మంత్రి పదవులు నిర్వహించడంతో పాటు ఉప ప్రధానిగా కూడా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసిన సమయంలో హరిత విప్లవం విజయవంతం కావడానికి కీలక పాత్ర పోషించి, దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర వహించారన్నారు.అలాగే భారత సేనకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ దేశ రక్షణలో ధైర్యసాహసాలు ప్రదర్శించారని,ఆయన సేవలు యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి,సురేష్,రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



### ఎస్పీ మహేష్ బి. గితే

**బలగంటీవీ, రాజన్న సిరిసిల్ల :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అలుపెరుగని సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు .డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ని జిల్లా పోలీస్ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ మహేష్ బి. గితే.పూలమాల వేసి నివాళులర్పించారు.ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా వివిధ కీలక శాఖలను నిర్వహించడమే కాకుండా, దేశ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి పరిపాలనలో తనదైన ముద్ర వేశారని అన్నారు . వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దేశం ఎదుర్కొంటున్న ఆహార సంక్షోభాన్ని అధిగమించడానికి హరిత విప్లవాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించా రని,దేశాన్ని ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.దేశ రక్షణలో ధైర్యసాహసాలు ప్రదర్శించారని,ఆయన సేవలు యావత్ భారత ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి,సురేష్,రమేష్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## మహనీయుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం

- సిరిసిల్ల, వేములవాడల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుకు హామీ
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:** మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలసి హాజరయ్యారు.ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మనీయమని అన్నారు . జగ్జీవన్ రామ్ కేవలం కార్మిక నాయకుడే కాకుండా, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన గొప్ప మానవతావాది అన్నారు . ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో జగ్జీవన్ రామ్ కుమార్తె, నాటి లోక్ సభ స్పీకర్ మీరాకుమారి అందించిన సహకారం మరువలేనిదని, ఆమె స్పీకర్ హోదాలో ఉండగానే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని అన్నారు.ఏడాది తిరగక ముందే సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని,త్వరలోనే సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తాను హామీ ఇచ్చారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని, అలాగే 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు .కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..





- బీఆర్ఎస్ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు:
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

**బలగంటీవీ,రాజన్న సిరిసిల్ల:** భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో మరియు అణగారిన వర్గాల అభ్యున్నతిలో బాబు జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర మరువలేనిదని అన్నారు . సిరిసిల్ల పట్టణ గౌరవాన్ని చాటేలా, పట్టణంలోని ఏదైనా ఒక ప్రధాన చౌరస్తాలో లేదా,నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ ముఖద్వారం ముందు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.విగ్రహ ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ పక్షాన మా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. కౌన్సిలర్లు బూర బాలు , మొగిలి నాగరాజు, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, కుంభాల మల్లారెడ్డి,సుంకపాక మనోజ్ కుమార్,మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్ర గౌడ్ , కత్తెర వరుణ్, షాదాబ్, ప్రభుదాస్, నర్సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పైన దాడి హేయమైనచర్య



**బలగం టీవీ, గజ్వేల్**
గజ్వేల్ లోని కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పైన దాడి చేయడాన్ని ఖండిస్తూ బీఆర్ఎస్ సిరిసిల్ల టౌన్ యూత్ ఆధ్వర్యంలో ఈ ఘటనను ఖండిస్తూ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు సుంకపాక మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఎవరు ఔనన్నా ఎవరు కాదన్న అసాధ్యం అన్నదాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని, ఈ రోజు మనం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నమంటే దానికి కారణం కెసిఆర్ ముఖ్య కారణమన్నారు. అటువంటి నాయకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దొంగల్లా గుండాల్లా చొరబడి వారి నాయకుడి ఫోటో పెట్టి పైశాచిక ఆనందం పొందిన కాంగ్రెస్ నాయకుల తీరుని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయాల్లో ఇటువంటి చర్యలు మంచి పద్ధతి కాదు.. అధికారం శాశ్వతం కాదు అన్న విషయాన్నీ కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలి. వయసు లో పెద్ద వారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి 10 సవంత్సరాలు ముఖ్యమంత్రి గా చేసిన నాయకుడి మీూా క్యాంపు పైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి అని మేము డిమాండ్ చేస్తున్నాం.దాడి చేయడమే గాకుండ పెద్ద ఎత్తున చప్పట్లు కొడుతూ వాళ్ళు సెలెబ్రేషన్స్ చేసుకున్నారు ఏమిసాధించారని కాంగ్రెస్ నాయకులు సెలెబ్రేషన్స్ చేసుకున్నారని మేము అడుగుతున్నాం.రైతు బంధు ఎగగొట్టి నందుకా తులం బంగారం ఇస్తామని మోసం చేసినందుకా..గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకు ఈ సెలెబ్రేషన్స్ చేసుకున్నారా ప్రజలు మీకు అధికారం ఇచ్చింది ఇలాంటి పనికి మాలిన చర్యలు చేయడానికి కాదు. మీకు చేతనైతే BRS చేసిన అభివృద్ధి తో పోటీ పడండి కెసిఆర్ గారు చేసిన అభివృద్ధి సంక్షేమం లో ఒక్క పది శాతం అయిన అమలు పరిచి సెలెబ్రేషన్స్ చేసుకొండి అంతే కానీ ఈ సిగ్గు మాలిన పనులు మానుకోండి. కెసిఆర్ వయసుకి వారి మానవత్వంకి విలువ ఇవ్వండి. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలన లో ఇలాంటి చిల్లర వ్యవహారాలు BRS నాయకులు చేయలేదు. మళ్ళీ అధికారం లోకి వచ్చేది BRS పార్టీ యే అన్న విషయాన్నీ కాంగ్రెస్ నాయకులకి గుర్తు చేస్తున్నామన్నారు.ఈ దాడి కి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అక్కడి పోలీస్ శాఖ వారిని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంబాల మల్లారెడ్డి ప్రభుదాస్ నాగరాజు బూర బాలు కత్తెర వరుణ్ కుమార్ సయ్యద్ షాదబ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి యత్నం దారుణం

### కంచర్ల రవి గౌడ్ఆగ్రహం.. చేనేత చౌక్‌లో నిరసన



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టేనని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఆదివారం జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, ఇటీవల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు, ఇప్పుడు కేసీఆర్ గారి కార్యాలయంపై దాడి యత్నం కాంగ్రెస్ పార్టీ అసలు స్వభావాన్ని బయటపెడుతోందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు చేయడం ఇదేనా ఇంద్రమ్మ రాజ్యం, ఇదేనా ప్రజా పాలన, అని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చమని అడిగితే దాడులు చేయడం, బెదిరింపులకు పాల్పడడం కాంగ్రెస్ ప్రభుత్వ అసహనానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ గారు ప్రజల హక్కుల కోసం ప్రశ్నిస్తే దాడులతో అణిచివేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమేనని మండిపడ్డారు.కేసీఆర్ ఒక మహా వృక్షమని, ఆయనను దెబ్బతీయాలని చేసే ప్రతి ప్రయత్నం విఫలమవుతుందని తెలిపారు. ఎన్ని దాడులు చేసినా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భయపడబోరని, ప్రజల హక్కుల కోసం పోరాటం మరింత తీవ్రంగా కొనసాగుతుందని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్. రెడ్డి నాయకత్వంలో ప్రతిపక్షాలపై దాడులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని అన్నారు.కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దృష్టి మళ్లించేందుకే ఇలాంటి దాడులు చేయిస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.ఎన్ని దాడులు చేసినా టిఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె అప్రోచ్, ఆరెల్లి వినయ్ కుమార్, లింగంపల్లి ప్రశాంత్, పవన్, హరీష్, శ్రీను, రమేష్, సాయి, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

- జూన్ నాటికి పెండింగ్ దరఖాస్తులన్నీ పూర్తి చేస్తాం
- విద్యుత్ శాఖ ఎస్ఈ బి. బిక్షపతి



**బలగంటీవీ,రాజన్న సిరిసిల్ల:** జిల్లాలో సాగు నీటి అవసరాల దృష్ట్యా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి అదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి మాట్లాడుతూ గత ఆర్థిక సంవ త్సరం మొత్తం మీద జిల్లాలో 1400 సర్వీసులు మాత్రమే మంజూరు కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పనితీరును గణనీయంగా మెరుగుపరిచామని పేర్కొన్నారు. కేవలం ఐదు రోజుల్లోనే 240 వ్యవసాయ సర్వీసులను మంజూరు చేయడం శాఖ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు . జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 2160 దరఖాస్తులను వానాకాలం సీజన్ ప్రారంభమయ్యే జూన్ నెల నాటికే పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని అన్నారు.వ్యవసాయ సర్వీసులకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు తదితర సామగ్రి ఇప్పటికే స్టోర్లకు చేరిందని,సిబ్బంది క్షేత్రస్థాయిలో పనులను నిరవధికంగా కొనసాగించేలా పక్కా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.విద్యుత్ సరఫరాతో పాటు భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు లేని వాతావరణాన్నిసృష్టిం చడమే తమ ధ్యేయమన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న తరుణంలో, వినియోగదారులకు పారదర్శకమైన మరియు వేగవంతమైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ కట్టుబడి ఉందని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు





**బలగంటీవీ,రాజన్న సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన ఎండీ మున్నీ బేగం, రెహానా, నూర్జహాన్ బేగం ల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారితో పాటు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, టౌన్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, 4వ వార్డు కౌన్సిలర్ లాయక్ సుల్తానా తాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, మాజీ కౌన్సిలర్ వెల్దండి దేవదాస్, స్థానిక నాయకులు తాజ్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవన్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి



**బలగంటీవీ,రాజన్న సిరిసిల్ల:** ఈరోజు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆగయ్య గారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో ప్రభుత్వం మరియు మున్సిపల్ చైర్మెన్ పాలకవర్గం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని మంచి చౌరస్తాలో లేదా కలెక్టరేట్ కమాన్ (ముఖద్వారం) ముందు ఏర్పాటు చేయాలని కోరారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి మా పార్టీ పక్షాన మా వంతు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య గారు, న్యాలకొండ రాఘవరెడ్డి, కుంభాల మల్లారెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ బూర బాలు,12 వ వార్డు కౌన్సిలర్ మొగిలి నాగరాజు సుంకపాక మనోజ్ కుమార్, మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్ర గౌడ్, కత్తెర వరుణ్, షాదాబ్ ప్రభుదాస్ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

balagamtv100@gmail.com

# అధైర్యపడవద్దు.. అన్నదాతకు అండగా ఉంటాం..



- అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలన
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బలగం టీవీ,వేములవాడ: అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు . ఆదివారం కొనారావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో అకాల వర్షాల వలన నష్టపోయిన పంట పొలాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అడిషనల్ కలెక్టర్ నగేష్ తో కలసి పరిశీలించినారు.?ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. చేతికి వచ్చిన పంట నీటిపాలు కావడం అత్యంత బాధాకరమని అన్నారు .ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 200 ఎకరాలకు పైగా పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారని, పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.గత పాలకుల హయాంలో పరిహారం అందేది కాదని, కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తోందన్నారు. రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని అన్నారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి పూర్తి మద్దతు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తుందని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సిరిసిల్ల పర్యటనలో భాగంగా ఆయన స్థానిక పవర్‌లూమ్ (విద్యుత్ మగ్గాల) పరిశ్రమను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మగ్గాల పనితీరు, విద్యుత్ వినియోగ విధానం, ఉత్పత్తి ప్రక్రియలను స్వయంగా పరిశీలించిన సీఎండీ, పరిశ్రమలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ద్వారా విద్యుత్ ఆదా సాధించడంతో పాటు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే అవకాశాలపై అధికారులతో చర్చించారు. తరువాత నేతన్నలతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన వరుణ్ రెడ్డి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. ముఖ్యంగా విద్యుత్ రాయితీలు, లో- ఓల్టేజ్ సమస్యలు నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై కార్మికులు తమ విన్నపాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశాలపై సానుకూలంగా స్పందించిన సీఎండీ, విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేతన్నల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నామని ,పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టీజీఎన్పీడీసియల్ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆయన, నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## వేములవాడలో భీమేశ్వర స్వామి దర్శించుకున్న టీజీఎన్పీడీసియల్ సీఎండీ వరుణ్ రెడ్డి

- ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన సీఎండీ




రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని టీజీఎన్పీడీసియల్ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి ఆదివారం భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న సీఎండీకి అర్చకులు సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో వేద పండితులు వేదోచ్చా రణల మధ్య ఆశీర్వచనాలు అందజేయగా, సీఎండీ వినయంతో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సహాయక కార్యనిర్వహణ అధికారి (ఏఈఓ) శ్రీ జి. శ్రవణ్ కుమార్ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, వేద పండితులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఈ పుణ్యక్షేత్ర దర్శనం ద్వారా ప ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం వేడుకున్నట్లు సీఎండీ తెలిపారు.

# పవర్‌లూమ్ రంగానికి విద్యుత్ శాఖ పూర్తి మద్దతు

### -ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమల అభివృద్ధికి విద్యుత్ శాఖ వెన్నుముకగా నిలుస్తుందని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం సిరిసిల్లలోని విద్యుత్ మగ్గాల పరిశ్రమను ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి సందర్శించారు. మగ్గాల పనితీరును పరిశీలించిన అనంతరం అధికారులతో కలిసి ఆధునిక సాంకేతికతతో విద్యుత్ ఆదా చేసే అంశాలపై చర్చించారు. నేతన్నలతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేతన్నల సంక్షేమం పట్లహోహోకట్టుబడి ఉన్నామని ,పరిశ్రమలకు అవసరమైన నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాను అందించడం టీజీఎన్పీడీసియల్హోహొధ్యతగా భావిస్తున్నామని అన్నారు .సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, నేతన్నల జీవనోపాధి మెరుగుదలకు అన్ని విధాలుగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.లో-ఓల్టేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తాం..

- ప్రభుత్వ విప్, వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు
- హాజరైన ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు ఆలపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు. బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్నపుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఈ నెలలో మహనీయుల జయంతి వేడుకలు ఉన్నాయని, ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉన్నాయని తెలిపారు. ఏడాది సమయంలోపే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదిక వ్యవసాయ సర్వీసుల మంజూరు

- కేవలం 5 రోజుల్లోనే 240 సర్వీసుల మంజూరు ,
- గత ఆర్థిక సంవత్సరంలో కేవలం 1400 మాత్రమే మంజూరు.
- జూన్ నాటికి పెండింగ్ లో ఉన్న అన్ని సర్వీసుల మంజూరుకు చర్యలు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

సర్వీసుల మంజూరుకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ట్రాన్స్ఫార్మర్లు , స్తంభాలు ,కండక్టర్ ఇప్పటికే స్టోర్‌కు రాక. రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరును యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. కేవలం ఐదు రోజుల్లోనే సుమారు 240 వ్యవ సాయ సర్వీసులు మంజూరు చేయడం విశేషమని, ఇది శాఖ పనితీరుకు, రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 1400 సర్వీసులు మాత్రమే మంజూరు కావడం నేపథ్యంలో, ప్రస్తుత వేగం గణనీయమైన పురోగతిని సూచిస్తుందని తెలిపారు. వ్యవసాయ సర్వీసుల మంజూరుకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు ఇప్పటికే స్టోర్లకు చేరాయని, పనులు నిరవధికంగా కొనసాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. జూన్ నెల నాటికి 2160 పెండింగ్‌లో ఉన్న అన్ని సర్వీసులను పూర్తిగా మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న నేపథ్యంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇకపోతే, "జీరో యాక్సిడెంట్స్" లక్ష్యంతో విద్యుత్ భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రమాదకర కరంగా ఉన్న లూజ్ లైన్లు, వంగిన స్తంభాలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గద్దెలను యుద్ధ ప్రాతిపదికన సవరించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.వినియోగదారుల భద్రత, శ్రేయస్సే ప్రధాన ప్రాధాన్యం అని, వినియోగదారులకు అండగా నిలుస్తూ మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందించేందుకు శాఖకట్టుబడిఉందనిబి. బిక్షపతి స్పష్టం చేశారు.

# పవర్ లూమ్స్‌కు భారీ ఊరట-క్యాటగిరి-4లో బిల్లుల అందచేత

- 60శాతం వరకు విద్యుత్ చార్జీల తగ్గింపు
- 600 యజమానులకు ప్రత్యక్ష లాభం





రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

రాజన్న సిరిసిల్ల జిల్లాలో పవర్ లూమ్ పరిశ్రమలకు ఆర్థికంగా గట్టి ఊరటనిచ్చే దిశగా కీలక నిర్ణయం తీసుకున్నామని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ బి. బిక్షపతి తెలిపారు. టౌన్-1, టౌన్-2 పరిధిలోని పవర్ లూమ్స్ యజమానులకు, ఇప్పటివరకు అమలులో ఉన్న క్యాటగిరి-3 బిల్లింగ్‌ను సవరించి, క్యాటగిరి--4 క్రింద బిల్లులను అందజేసినట్లు వెల్లడించారు.ఈ నిర్ణయం ద్వారా ముఖ్యంగా 25 హెచ్‌పీ కన్నా తక్కువ లోడ్ వినియోగించే యూనిట్లు నేరుగా లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. దీని ఫలితంగా సుమారు 600 మంది పవర్ లూమ్స్ యజమానులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ఇది ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు.క్యాటగిరి-4లో బిల్లింగ్ అమలుతో విద్యుత్ చార్జీలు గణనీయంగా తగ్గి, నెలవారీ బిల్లులో 60శాతం వరకు తగ్గింపు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇది పవర్ లూమ్ పరిశ్రమల పునరుద్ధరణకు, ఉత్పత్తి వ్యయాలను తగ్గించేందుకు, పోటీతత్వాన్ని పెంచేందుకు దోహదపడుతుందని వివరించారు. పవర్ లూమ్ యజమానుల నుండి వచ్చిన విజ్ఞప్తులు, మల్టీఫుల్ సర్వీసుల వినియోగం, అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిక్ ఇండస్ట్రీల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పరిశ్రమల స్థిరీకరణకు, నిలకడైన అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.సిరిసిల్ల ప్రాంతం దేశవ్యాప్తంగా పవర్ లూమ్ పరిశ్రమకు ప్రత్యేక గుర్తింపు పొందిందని గుర్తుచేస్తూ, ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని పేర్కొన్నారు. అర్హత గల పవర్ లూమ్స్ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ యూ నిట్లను క్యాటగిరి-4లోకి మార్చుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప విద్యుత్ కార్యాలయా లను సంప్రదించాలని కోరారు. వినియోగ దారులకు నాణ్యమైన, పారదర్శక మరియు అందుబాటులో ఉండే విద్యుత్ సేవలు అందిం చడం సంస్థ ప్రధాన లక్ష్యం అని, పరిశ్రమల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందించేందుకు శాఖ కట్టుబడి ఉందని సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీబిబిక్షపతి స్పష్టం చేశారు.

# మీ సేవ గొడుగు క్రింద అన్ని సేవలు

- సులభం, సౌకర్యవంతంగా పారదర్శకంగా సేవలు
- ఇక కష్టాలకు చెల్లు మీ సేవ కేంద్రాల ద్వారా విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు
- రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి స్పష్టం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -05

విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువై, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే సంకల్పంతో, విద్యుత్ సేవలను మరింత సులభతరం, పారదర్శకంగా అందించాలనే మహత్తర నిర్ణయాన్ని ప్రకటిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. గతంలో వినియోగదారులు పలు విద్యుత్ సంబంధిత సేవలకు విద్యుత్ కార్యాలయాలకు నేరుగా వెళ్ళవలసిన అవ సరం ఉండేది. దీని వల్ల సమయం, శ్రమ, ఆర్థిక వ్యయం అధికంగా అయ్యేవి. ఈ ఇబ్బందులను తొలగించి, ప్రతి వినియోగదారుడికి అతని ఇంటికి సమీపంలోనే అన్ని సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడమైందని ఆయన వివరించారు. విద్యుత్ సేవలు ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో --- ప్రజలకు సులువైన పద్ధతి కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు, వినియోగదారుల పేరు మార్పు, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటి సేవలను ఇప్పటి నుంచి ఏ మీ- సేవ కేంద్రంలో అయినా సునాయాసంగా పొందవచ్చని సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల వినియోగదారులు దూరంగా ఉన్న విద్యుత్ కార్యాలయాలకు వెళ్ళే అవసరం లేకుండా, తమ సమీప మీ సేవ కేంద్రంలోనే సమస్త విద్యుత్ పనులను సులభంగా, వేగంగా పూర్తి చేసుకోగలరని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్న ముఖ్య సేవలు: ? కొత్త విద్యుత్ కనెక్షన్ మంజూరు: గృహ, వ్యాపార మరియు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఇప్పుడు ప్రతి మీ సేవ కేంద్రంలో అందుబాటులో ఉంటుంది. దరఖాస్తు స్వీకరణ నుండి మంజూరు వరకు మొత్తం ప్రక్రియ సులభతరంగా, పారదర్శకంగా నిర్వహించబడుతుంది. రైతులకు వ్యవసాయ పంప్‌సెట్ కనెక్షన్లు, చిన్న వ్యాపారులకు వాణిజ్య కనెక్షన్లు, గృహస్తులకు గృహ కనెక్షన్లు --- అన్నీ ఒకే చోట, ఒకే దరఖాస్తు ద్వారా పొందే సౌలభ్యం కలుగుతుంది. వినియోగదారు పేరు మార్పు: ఆస్తి కొనుగోలు వంటి సందర్భాల్లో విద్యుత్ కనెక్షన్‌పై పేరు మార్పు చేయించుకోవాలనుకునే వారు ఇప్పుడు నేరుగా మీ సేవ కేంద్రానికి వెళ్ళి, అవసరమైన పత్రాలు సమర్పించి, సత్వరం సేవ పొందవచ్చు. క్లిష్టమైన అనుభవాన్ని సరళమైన ప్రక్రియగా మార్చడమే ఈ సేవ యొక్క ప్రధాన ఉద్దేశ్యం. విద్యుత్ బిల్లుల చెల్లింపు: మీ సేవ కేంద్రాల్లో నేరుగా విద్యుత్ బిల్లులు చెల్లించుకోవచ్చు. డిజిటల్ చెల్లింపు పద్ధతులతో పాటు నగదు చెల్లింపు సదుపాయం కూడా అందుబాటులో ఉంటుంది. బిల్లు చెల్లించిన వెంటనే రసీదు అందించబడుతుంది. ఇతర అదనపు సేవలు: లోడ్ మార్పు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్, విద్యుత్ బిల్లు సవరణ దరఖాస్తులు వంటి అన్ని సేవలు కూడా మీ సేవ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంటాయి. వినియోగదారుల సౌకర్యమే మా ప్రథమ లక్ష్యం అని, అన్ని సేవలూ పారదర్శకంగా, నిర్ణీత సమయపరిమితిలో నిర్వహించబడతాయని, అవినీతికి, అనవసర జాప్యానికి తావు ఉండదని ఆయన స్పష్టంగా హామీ ఇచ్చారు."ప్రతి వినియోగదారుడూ గౌరవంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సేవలు పొందాలని మేము కృషి చేస్తున్నాం. మీ సేవ కేంద్రాల ద్వారా ఈ సేవలు అందించడం వల్ల ప్రజలకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి" అని ఎస్. ఈ బిక్షపతి అన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి





బలగం టీవీ, వేములవాడ ఏప్రిల్ 5

చందుర్తి మండల కేంద్రంలో ఈరోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మాజీ ఎంపీపీ రైతు సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరవీరుల స్తూపం వద్ద భారత మాజీ ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, దళితులు మరియు కార్మిక వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. దళితులు, కార్మికులు మరియు పేద ప్రజలకు హక్కులు కల్పించేందుకు ఆయన జీవితాంతం పోరాడుతూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేశారని కొనియాడారు. సమానత్వం, న్యాయం, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితంలో ఆచరణలో పెట్టారని పేర్కొన్నారు. నేటి యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు దుమ్మ ఆనంద్ ఉపసర్పంచి బాసూజీ వేణు వార్డు సభ్యులు నేరెళ్ల రాజేందర్ గొల్లపల్లి హరిబాబు రవీందర్ రెడ్డి ఇస్మాయిల్ గుడిసె రమేష్ లచ్చిరెడ్డి గుడిసెనరసయ్యలింగంపల్లి అంజయ్య లక్కర్స్ మహేష్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు



## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు

'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# పేదోడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయమా..? :

అలాగే మున్సిపల్ కమిషనర్ కు కాంపౌండ్ వాల్ కోసం దరఖాస్తు చేసిన వీ/ం ాాు ానబ్ఖుతీవ =ఖ్శ్రీశీతీం కు చెందిన క్రిస్టల్ మాన్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కూడా హర్షారెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. ఇది ముమ్మాటికీ మంత్రి పొంగులేటి కంపెనీయే అని స్పష్టమైంది. రెవెన్యూ మంత్రి కుటుంబ సభ్యులే ఈ కబ్జాల వెనుక ఉన్నప్పుడు ఆర్డీవో, హైడ్రా లాంటి చిన్న అధికారులు వారిని ఎలా అడ్డుకుంటారు.. ? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హైడ్రాను పంపించి ఆ అక్రమ కాంపౌండ్ వాల్ ను కూలగొట్టాలి. ఆక్రమించిన వారిని అరెస్ట్ చేసి దొంగలు ఎవరో బయటపెట్టాలి. తాత ముత్తాతల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న రైతులను తిరిగి ఆ భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు.

# 2027 నాటికి తెలంగాణ హైకోర్టు నూతన భవన సముదాయ నిర్మాణం

భవనాలకు శంకుస్థాపన పూర్తయిందని, 2027 డిసెంబర్ నాటికి అన్ని పనులను పూర్తి చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలను కల్పించడం కార్యనిర్వాహక వ్యవస్థకు కీలక బాధ్యత అని వ్యాఖ్యానించారు రేవంత్ రెడ్డి. ప్రతిపాదిత కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్ద వాటిలో ఒకటిగా నిలుస్తుందని, ఆధునిక సదుపాయాలు, మౌలిక వసతులకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో శాసనసభ, కార్యనిర్వాహకవర్గం, న్యాయవ్యవస్థ పరస్పర గౌరవంతో, ఆధారపడటంతో పనిచేస్తాయని, న్యాయం కోరే పౌరులకు కోర్టులే అంతిమ వేదిక అని పేర్కొన్నారు. కొత్త హైకోర్టు భవనం న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా నిరుపేదలు, బలహీన వర్గాలు, అట్టడుగు వర్గాలకు సేవలందిస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. కోర్టు సముదాయాన్ని నిర్మించడం అనేది న్యాయానికి అంకితమైన పవిత్ర స్థలాన్ని సృష్టించడంతో సమానం గా అభివర్ణించారు.

# బాసర ఆలయానికి మహర్దశ..

ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహా లక్ష్మి, మహా కాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది. జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు. భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు.

# 10న విడుదలవుతున్న డెకాయిట్

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం






అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

# రాముడు, పరశురాముడు..రెండూ రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం.



దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

# రామాయణం మూలకథ నుంచి తప్పుకోరాదు

- ఆదిపురుష్ తప్పులను

## రామాయణలో చేయరాదు

ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..




ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

# దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్



బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.